కథాసంక్షేపం

"అవతరిక"

అశ్వీజమాసపు వరిపనులు పెద్దగా లేవు. అని పీచేవాళ్ళు, లోటులోవున్న తమ్మల సౌరభాన్ని కలుపుకూ, కిటకిపూజల్లాంటి లోపలికి వస్తున్నాయి. ముసక వెన్నెల వాటిని దుప్పటిలా కప్పుకొంది. సుందరి కుర్చీలో కూర్చున్నాక, అనేక ఆలోచనలు వచ్చేయి. ప్రకృతిలో ఎన్ని మేళవింపులున్నాయో అనిపించింది. ముఖ్యంగా తనకిష్ట ప్రవృత్తి ఆర్థం చేసుకుందామని ఇన్నాళ్ళూ ప్రయత్నించింది. అదీ ప్రకృతి మేళవింపులాగే ఉండిపోయింది.

ఈనాడు స్టేషన్కు వెళ్ళేరు. తను ఉండబట్టలేకనే అడిగింది. "చుట్టాలు వస్తారు - వంట మనిషి ఇద్దరికి తయారు చెయ్యమను, అన్నారు కాని, ఎవరు వస్తారో, ఎట్లా బంధువులో చెప్పనేలేదు. కోపంవచ్చింది. కాని ఆయన అముఖాపత్యం తిన్న రోజురోజుకూ అర్థం చేట్టే చేసింది. చేస్తోంది కూడాను.

వంటింట్లో రామక్క గరిటె చప్పుడు వినిపిస్తుంది. తను బయటకూర్చుని, ఆలోచనల్లో నిండుకుంటోంది. ఎవరమ్మా. వచ్చేది. అంత రూపాయంగా ఆయన వుంచడానికి కారణం" అనుకుంటూ.

గేటుతలుపు చప్పుడైతే ఉలిక్కిపడి చూచింది. ఆయనే! ఒక్కరే వస్తుంటే చుట్టాలేరి అన్నకుశేంక వచ్చింది. రాలేదా? వాళ్ళకు రైలు తప్పిపోయిందా? రేపు వస్తారేమో! అనుకునే నుంచుంది.

"సుందరీ!" కళ్ళల్లోకి నవ్వుతూనే చూచేరు. దగ్గరగా వస్తూనే లిలలోని నవ్వుల్ని సర్ది, గవదకైకెత్తేరు. తనకే ఈ కార్య ఆశ్చర్యం కల్గజేస్తోంది. వింత, మాధుర్యత, హుందా ఆయనలోవున్న గొప్పే, రోజూ ఏదో ఒకటి పైపుబుకు కూనే వుండి తన్ని గిలిగింతలు పెడుతుంది.

"ఉమ వస్తోంది. సుందరీ! బండిలో" ఉమా! సావిట్లో ఉన్న పడకళ్ళపిల్ల బొమ్మని ఇప్పుడు ఊహించుకుంది. ఏమిటి జరిగేవుంటాయి అప్పటి చిత్రానికి, ఇప్పుడు యువతికిన్నీ ఎల్లావుంటుందో!

"వాళ్ళమ్మ పోలికే పదహారేళ్ళు వుంటాయి. ఎర్రగా, కుదుమట్టంగా మధ్య పాపిడి, గుండ్రటి మొఖం. జుకాలు..." ఆయన చెపుతున్నారు.

ఈ గీతలమీద, ఆఫోటో మీదుగా తను మూర్తీభవించుకోవలసి వస్తోంది. ఎల్లావుందో, వుంటుందో అన్న చూడని ఆంశం, జీవం సోసుకుందుకు ఆరాటం చెందుతోంది. తను అన్నాళ్ళూ చూడాలనుకుంది. ఆయన జీవితంలోని ప్రధమ ఘట్టాలు విందు కాని అని వ్యక్తావ్యక్తం లాగే వుండిపోయేయి.

బండి ఆగింది. చేతులు తోడించుకుంటూనే "నమస్కారాలు" అంటూ మెట్లెక్కుతున్న యువతినిచూచి తెల్లబోయింది. ఉమా!

ఆయన ఒస్తూనే "ఉమా! మీ పిన్ని!" దగ్గరసా నవ్వుతూ వచ్చిన వ్యక్తి అందం తన చేతుల్లోకి తీసుకుని నిమురాలనిపించింది. అంతస్సుల్లో తనకు "అమ్మా" అని పిలిచే వ్యక్తులు లేనందుకు కోభ కల్గింది.

"ఉమా, ..అవిడా కూడా అప్పటి నుండి ఆశ్రమంలోనే వుంటున్నారు. అక్కడే తిండి, నిద్ర. ఉమసుఖం అన్నది ఎరగకుండానే పెద్దవయ్యింది. ఆనాటి నుండి ఉమని, నేను చూడ్డం కూడా మొదటిసారి. ఎల్లాగైతేనేం వాళ్ళమ్మ చివరకు నాదగ్గరకు రానిచ్చింది." ఆయన కంఠం రుద్ధపడింది. అందులో రక్త స్పర్శ వియోగపు బాధ స్ఫురించింది. మాట్లాడలేకనే లోపలికి వెళ్ళేరు.

"పిన్నీ!" సుందరికి ఆ పిలుపు జీవితంలో మధ్యమం కదిపినట్టే అయ్యింది.

"పిన్నీ మా ఆశ్రమంలో అన్ని పనులు నేర్చుతారు. వంట, నూలుతియ్యడం, నవారు నేయ్యడం, ఊడ్చడం, చదువు అన్నీ నాకువచ్చు. అమ్మ అంది" నువ్వు వాళ్ళింటికి వెళుతున్నావ్. వాళ్ళిల్లు మనిషిలాగేవుండాలి కాని చుట్టంలా కాదు సుమా! అని అమ్మ అంది. నేనే నాన్నార్ని చూడాలని పట్టు బట్టి వచ్చేపిన్నీ." ఆ వయస్సులోని పెద్దమాటలు తన్ని బాధ పెట్టేయి. ఉమని చూస్తే జాలి, దుఃఖం కూడా కల్గింది.

"నా ఇంట్లోకి వచ్చి కూడా నాకు సపర్యలు చెయ్యడానికి, అన్న భావం కల్గినా, ఆయన మాటలో ఉన్నతి అర్థం కాక తికమక పడింది.

భోజనాలు ముగ్గురూ కలిసే చేసేరు. అలసిన ప్రాణాన్ని, పడుకోబెట్టే ఆయన దగ్గరకు వచ్చింది. "సుందరీ! ఆ నవక, ఆ మాటలు, ఆ నవ్వు అంతా వాళ్ళమ్మదే. ఆవిడ పోలిందాయే" అనుభవం ఆయన్ని కృతజ్ఞత తెల్పేట్లు చేస్తోంది.

ఎన్ని బాధలు హృదయాల్లో ఇముడుతాయి. తలో మార్గానికి దారితీస్తూ వుంటే విధిన స్వరూపాల్లో జీవితాన్ని, ఒక, ఎనుడు దనుడుగేని రూపంలోకి తెచ్చి, శకటాన్ని తోలుకోవడంలోని, ఆరాటం గుర్తుకు వచ్చింది.

ఆ రాత్రి తన్ని దగ్గరగా తీసుకున్నారు. అంగలో నూత్నంగా జీవం జలకిచ్చేట్లే తట్టింది. అందులోలీనమైపోతూనే "నేను రెడ్డో వెళ్ళాం. అయితే ఏమి" అనుకునే నిద్రపోయింది.

కాఫీ త్రాగుతున్నప్పుడే "పిన్నీ. మూల గదిలో సామానంతా కొట్టు గదిలో పెట్టేస్తాను. చిర్రాగ్గా ఉంది. అంగరు లో నా పెట్టే అవీ పెట్టుకుంటూ" అంటూ నేకప్పుకుంగారుగా పెట్టేసి వళ్ళడానికి ఉపయుక్త అయ్యింది.

"అంతా వాళ్లమ్మ పోలికే. ఎప్పుడూ ఏదో సద్దుతూవుండేది." ఆయన సమీక్షలో ఆర్ద్రతి సుందర్ని కదిపింది.

"అయితే నాన్నారు! నేను అమ్మ పోలికంటారా? ఎప్పుడూ అనుకుంటాను. అమ్మంతి గొప్పదాన్ని అవ్వాలని, అంత పేరు తెచ్చుకోవాలని" గోడమీద ప్రేమ కట్టబడిన బొమ్మచూస్తూనే అంది. ఆవిడకు వ్యక్తిత్వం వుంది పలుకుబడివుంది. కాని అని తనలో లేవు. వాటినే ఆరాధిస్తూ ఇప్పుడు ఉమ ఆశించడం తనకి ఈర్ష్య తెప్పిస్తోంది. ఇరుగ్గానే, ఉమ వున్నన్ని రోజుల్లోనూ నిత్యమూ ఇది తప్పదు. అనేక సన్నివేశాల్లో వాళ్ళమ్మని జ్ఞాపకం చేస్తూ పొడుతుంటే తను భరించుకోలేని సన్నివేశాల్లోకి వళ్ళవలసివస్తుందేమో!

"అమ్మ అన్నీ విచిత్రంగానే చేస్తూ వుంటుంది. ఆ మీటింగులకు వెళ్ళడం, ఉపన్యాసాలు ఇవ్వడం, అందరూ జేజేలు అనుతుంటే చిరునవ్వునవ్వుతూనే స్వీకరించడం, ఆఖరుకు ఆ ఆశ్రమంలో పాయిఖానాపని, ముదలు, నవారు నేయడం, చదువు చెప్పడం వరకూ ఏదో ప్రత్యేకత చూపిస్తూనే వుంటుంది." ఉమ కన్నందుకు ఇంత ఆరాధనలో, కృతజ్ఞత తెల్పుకుంటోంది.

తన సౌందర్యార్పనవస్తువులన్నీ ఎదురుగా నుంచుకొని ఆ మొఖం నీకు ఎంతదూరం వుందో చూచేవా అని చెప్పేసరికి, బాధ, కుమిలింపు కల్గింది. వాటిని ఇప్పుడు దూరంగా, దూరదూరంగా విసిరివెయ్యాలన్నతలంపు కల్గింది.

"ఉమా! నీ ఇష్ట మొచ్చినట్లు సర్దుకో" అంతకంటే ఏమీ అనలేకపోయింది సుందరి. ఆయన చూస్తూనే, వింటూనే కుర్చీలో కూర్చున్నాడు. ఆయనలోని శాంతి, తను నేర్చుకోవాలి అనుకుంది.

పొత్తిళ్ళల్లోని పాపాయిలా నవ్వుతూనే "పిన్నీ! ఎంత మంచిదానవ్ నువ్వు" అంది. ఆ నవ్వు, అమాయకత్వం చూస్తుంటే, ఆ క్షణంలో ఉమని తన హృదయానికి దగ్గరగా ఇముడ్చుకుని, ప్రకృతినే మర్చిపోవాలనిపించింది. ప్రేమ, విహాసల్లోని మధ్య ఊగులాడి, కుర్చీకి తీర్లా బడిపోయింది సుందరి.

ఆ సాయంకాలం నీలియెండలు, గులాబీ చెట్ల మీంచి గదిమూలలకు ప్రాకుతున్నాయి. సుందరికి ఉమ వచ్చినప్పటినుండీ, కాలం అంత త్వరితంగా ఎల్లా గడిచిపోతుందా అన్నది సమస్యక్రిందనే అయ్యింది ఎన్నిలేనాదాలు ఆలోచించినా అది అర్థంకాని నిగ్గల్లా కన్పడుతోంది. ఎదురుగా వున్న, కాళ్ళదగ్గరకు ప్రాకిన ఎండని అనుకుందా మనుకుంది.

ఉమ ఖంగారుగానే వస్తూనే 'పిన్నీ! నన్ను నీ చుట్టాలింటికి కాని, స్నేహితులింటికి కాని తీసుకువెళ్ళవ్. ఒక్కళ్ళ ఇంటికి వెళ్లాలని, వాళ్ళతో మాట్లాడాలని ఉంటుంది. ఆ ఆశ్రమంలో ." కంఠం రుద్ధపడింది.

"అల్లాగే పద్దాం ఉమా!" పువ్వు పువ్వులా నవ్వింది. ఆ సాయంత్రమే ఇద్దరూ కలిసి వెళ్లేరు. అందరిన్నీ నవ్వించింది. అనుకుంది. వాళ్ళందరు కూడా 'రోజూ ఉమని మా ఇంటికి పంపించండి' అనేట్లు చేసుకుంది. వాళ్ళనే అంత త్వరితంలో వశం చేసుకుని బానిసలుగానే తీసుకుంది.

ఆ పిన్నన్నప్పుడే జారి పాడుకున్నా ఏవో ఏవో చెప్పింది. తన వయస్సే జనకట్కు నడచి ఉమ చేస్తే కథలకు 'ఉ' కొట్టేట్లు చేసివట్టేయింది.

గుమ్మంలోకి వచ్చిన తర్వాతనే రెండు చేతులు మెడచుట్టబడుతూనే "పిన్నీ ...జ్వం ... జ్వం ఎంతో మంచిదానివి" అంటూనే ముద్దు పెట్టుకుంది.

సుందరి హృదయం పెదతేమే అయ్యింది. నవ్వుకునే "పిచ్చిపిల్లా" అని దగ్గరకు తీసుకుంది.

"పిన్నీ ఆ ఆశ్రమాల్లో ఇకేం లేవు. ఉండాలని అనుకునేదాన్ని...కాని..."

"ఇక్కడున్నైకా."

బాదిలిపట్టుకునే లోపల్కి నడిచేరు.

గుమ్మందాటేస్తూనే సాలిగూడు అల్లుకుంటోందా అని తట్టింది.

* * *

రోజులు గడుస్తున్నై. ఉమ వచ్చి ఇరవై రోజులు అవుతోందని కేలండర్లోని అంకెలు చెపుతున్నాయి. అన్ని రోజుల్లోని ఉమ ఎవరి సుందరికి అనుకయం, జాలి, ద్వేషం, ప్రేమ కల్గేయి. వచ్చేయి, పోయేయి. విపరీత సన్నివేశాల్లో నేపడి యెంతరీతిలాగే తట్టింది. కాని అన్ని విచిత్ర భావనల్లోను, ఆయన కళ్ళల్లోకి చూచింది. గరళాన్నంతా నేను మ్రింగడానికే వున్నాను అన్న ధైర్యం ఆ కళ్ళల్లో కన్పించింది. తనకి సాగ్గింపనం అవుతోంది.

ఆరోజు అనుకోలేదు. ఉత్తరం వచ్చింది. తనకి వ్రాసే స్నేహితులు, హితులుకూడా దూరమైపోయేరు. ఎవరు వ్రాస్తారా అన్న సంశయం కల్గింది. కాగిన మీగడరంగు, చేకాగితపు కవరు. ముద్ర నెతికింది. కనపడిన అక్షరాలు అందులో వుండిపోయింది.

మనతలు విప్పింది. అందులోనే చేశ భక్తి. కదురు, విప్లవం, ఆరాధన కన్పించేయి. ఉమ తల్లి వ్రాసిందా? ఎందుకు

కందుకూరి లింగరాజు

వ్రాస్తుంది. ఆమెను చూడాలనుకునే ఆశ ప్రతి దినానికి పెచ్చవుతూనేవుంది. ఫోటోలోని బొమ్మను చూచి ఉత్తరం యొక్క ఊహాల్లో రక్తమాంసాల్ని నిరూపించుకోవాలంటే కుదరటంలేదు.

నమస్కారాలు.

ఉమని ఇంకో రెండు వారాలు మీ దగ్గర వుంచుకోమనిఅడగడం నాకు భాగ్యం కాదు. అయినా వాగ్దాన అనివార్య కారణాలచే వళ్ళవలసివొచ్చినందున మిమ్మల్ని కోరవలసివచ్చింది

'మీకు వీలులేనిఎడల నిర్మొహమాటంగా నాకు వ్రాయండి. పేరుగా నేను ఉమకు సరుపాయం చేసుకుంటాను. ఉమ మిమ్మల్ని గురించి చాలా ఆనందంతో ఉత్తరం వ్రాసింది. మిమ్మల్ని ఆరాధిస్తున్నట్టే వుంది. మీ సహృదయంతోటి ఉమని ఉంచుకోగలరనే ఆశిస్తున్నా. మీరు ఉమకి చూపిన ప్రేమకు, ఆదరణకు, సమానత్వంకు నా కృతజ్ఞతాభివందనాలు. శశి"

శశి! ఆపేరు గల వ్యక్తిని చూడాలని, ఆమె చెప్పే ఆదేశాలను వినాలని ఎంతో మంది ఆశిస్తున్నారు. అటువంటి శశి తనకే వ్రాయడం సుందరికి ఆశ్చర్యం కల్గించింది. ఎంత స్వచ్ఛంగా వ్రాసింది!

ఆవిడని చూడాలన్న కోర్కె కల్గుతోంది. అంత గొప్పవ్యక్తి! గొప్పతనం! తనకి లేనేలేదు. 'ఉమని ఇప్పుడు తనమీద గుర్తు, పేరుకోసం యాత్రలు బయలుదేరుతోందన్నమాట' అన్న తలంపు తుణికం ఈర్ష్య కోసం తెప్పించేయి.

ఒక్కటి ఉమ వచ్చినప్పటినుండీ తనలో ఓ నూత్న జవనం, ఆనందం పోసింది. కాని తన జీవనంలో ఉమ చెప్పవలసిన రాయే! తనకు మైమరపు కల్గించినా, అశాంతిపరచుటకు సమర్థం. తనకు లేమిని ప్రతీక్షణం కల్గించి బాధ తెప్పిస్తోంది

కలం తీసింది. "ఉమను ఉంచుకోను' అని వ్రాయాలన్న ఉద్వేగం కల్గింది. వ్రాయాలనుకుంది. "ఉమ వుంటే తనకేం పోయింది" అలవాటులోని జాలి, ఆదరణ అడ్డుపడుంటే వ్రాయలేక నేపోయింది.

ఆలోచనలు వచ్చేయి. ఆవిడని తను చూస్తే ఓసారి! రాజాని జీవితంలో సహచరుడు కానప్పుడు, పత్రికల్లో పడ్డ వేరుగుమూచి, ఆవిడని చూడాలన్న కోర్కెలు లేకపోలేదు. వెళ్ళాలి. చూస్తే ఏం!...

* * *

ఆరోజుల్లో తెల్లగౌన్ను పూనా అంచు చీరకట్టుకునే బయలుదేరింది. బ్రౌన్ కాపాలు తీసి గాలిపల్కి వచ్చింది. ఎల్లటి అరటి ఆకులు, పూలదీపగ్వాలు, దర్భనాలు, పెదజన్ని ప్రకృతిలో పడ్డట్టేవుంది.

నూతివారి యువతి, గిన్నెలో కి నీళ్లు తోడుతోంది. ఇంకో అమ్మాయి నీరు పోస్తోంది. లోపలనాట్యం గిరగిరా, మగ్గం చప్పుళ్ళు, పూరిగుడిసెల్లోంచి వినవస్తున్నాయి.

గబగబావస్తూనే "నమస్కారాలు ...రండి ...శశిగార్ని చూడ్డానికి వచ్చేరా!" యన్న

నంలోని అమ్మాయి అడిగేసరికి వినయానికి అశ్చర్యపోయింది తన ఖరీదు చీర తనకే సిగ్గుకల్గిస్తోంది.

"అచివరఇంట్లోవున్న ఆవిడే శశిగారు." అని చూపించే పనక్కు వెళ్ళింది. గుమ్మంలోంచి చూచింది. ఒక్కసారి ఆశ్చర్యములో తెల్లబడింది ముతకఖద్దరుచీర. చారల రవిక, అర్థణాఅంత కుంకం, పెద్దముత్తయిదువులావున్న ఆవిడా! శశి!! తన్ని తానే నమ్మలేకుండావుంది. యావత్ ఆంధ్రంలోను పేరుమోసిన, అందరుచూడాలని ఉవ్విళ్లు ఊరుతున్న శశి ఆమె!

పిడిచి ఆరవేసిన చీరకు కుచ్చెళ్ళు పెడుతూనే "రండి...లోపల్కి రండి .. కూర్చోండి" అని మర్యాదాచేస్తూనే నమస్కరించింది; వినయంమూర్తీభవించినట్టుగానే.

సుందరి కూర్చుంటూనే...చెప్పింది. ఆవిడ ఆశ్చర్యపోతూనే "మీరా!" అని అల్లా వుండిపోయింది.

సుందరికి ఇటువంటి సహజ, వినయ, ప్రకృతి వాతావరణంలో నుండి, అలవాట్లు మార్చి, నూతన అనుభవాల్తో తయారుచేస్తే అది కృతఘ్నుత్రిక్రింద తయారవుతుందేమో అనిపించింది.

"ఎంతసంతోషంగావుంది. మీరువచ్చేరని. ఊహించుకుంటున్న మిమ్మల్ని చూడ్డం ఎంతోసంతోషంగా వుంది. చాలా ఆనందపడుకున్నా.

"రాజా రెండుసారి తప్పుచెయ్యడనుకుంటా. అల్లాంటిపరిస్థితులు రావనే నమ్ముతున్నా" ఆవిడ తనవైపుచూస్తూనే అంది. ఎంతముక్కుకు సూటిగా మాట్లాడుతుంది!

"ఉమని, నేను నాపంథాల్లో పెంచుతానేమో అని రాజాభియం. అతనుసేనెప్పుడూ ఇంట్లోగృహలక్ష్మిగానే ఉండాలనేవాడు. ఉమలో మాత్రం ఆయనపోలికలు ఎక్కువగానే ఉన్నాయి. నేను ఉమనిపంపితీరాలన్న పరిస్థితి రావడంచేత పంపేను. అది వీధితనంలో..." ఆగింది. సిగ్గుపడ, అభిమానంకు, తలవొంచుకుంది నవ్వుతూనే "వీరతనం తప్ప నాకేం ఆస్తివుంది. ఆ మొరటి నిడివరోజుల్లో భరణంక్రింద కొంత ఇచ్చేరు. నా మూర్ఖత్వంవల్ల, నా ప్రయోజనాలకు నా పేరు కోసం తగలబెట్టేరు. నాల్గువత్సరాలు వచ్చింది....తర్వాత. "

ఆ విధి స్వరంలో స్వచ్ఛత, గిడ్డు దినాలు, అన్నీ సుందరికి జాలి కల్గించేయి. సానుభూతి చెప్పాలనుకుంది.

"తర్వాతనే ఆశ్రమంలో చేరి, వార్ధా విద్యావిధానం బోధిస్తూ కాలం గడుపుతున్నా. ఒచ్చినపేరులో వాళ్ళే ఉమ న్యాయాలకు తీసుకు వెళ్ళేవారు. ఇల్లాగే రోజులు గడుస్తాయని " కంఠం రుద్ధమైపోయింది

"ఎంత. ." ప్రారంభించింది కాని, ఏం మాట్లాడాలో తెలియక చూరంచు వైపు గూచింది.

"జాలి పడకండి. మీకు ఆశ్చర్యంగానే తడుతుంది ఉమకి ఆఖరికి నేను అనుభవించినంత సుఖపరివరం అయినా ఇవ్వలేక పోయేను. ఈ ఆశ్రమంలో వాళ్ళిచ్చేతిండి, బట్టల్తోనే పెంచేను. "

"పోనీ రాజాకు తెలియజేయకపోయారా" అంది సుందరి.

"రాజాకా! మీరు దాన్ని మెచ్చుకుంటారా? ఓ నాడు తెగా తెంపూ చేసుకుని, ఈ రోజు నీ సుఖంపెట్టి అడగమంటారు?"

"ఉమకోసమైనా!"

"ఉమకోసం! చిన్నపిల్లలు ఏది ఇచ్చినా ఊరుకుంటారు. నన్ను అది అరాధించేది. నా పెంపకమే తన జీవితంలో గొప్ప అనుకుంటోంది. ఇప్పుడే పెరిగి పెద్ద వవుతోంది. ఇప్పుడు నా అంశం క్రింద గలిగే స్థితి లోకి వచ్చింది. ఇన్నాళ్ళూ నేను మైకం ఒచ్చినట్లే ఉండిపోయే. ఈ నాడు ఉమ..." బాధలో కన్నీళ్ళు తిరిగేయి. మాతృహృదయపు అందులు అందులో ఉరికేయి.

"ఉమ మిమ్మల్ని ఆరాధిస్తోంది" సెమ్మదిగా, సానుభూతితో అంది.

"పిచ్చిపిల్ల! నాకు పన్నులక్ల వచ్చిన ధనంతో ఉమకి కావలసిన చదువు, కోర్కెలు తీర్చగలనేమో అనుకున్నా. కాని అడిగినీటిమీదక్షరాలే అయ్యింది. అనివార్యపు పనులవల్ల వార్ధా వళ్ళక తీరలేదు. అంతవరకూ ఉమని..." కళ్ళతోనే తిక్కనది పూర్తి చేసింది.

ఉమ మాటలు పిన్నీ నవ్వు ఎంతో మంచిదానివి. ఇల్లు ఎంతో బావుంది. చెవుల్లో వినిపించేయి. అందులో ఆమె హృదయపు, ప్రేమ, కృతజ్ఞత, జాలి, ఊసులాడేయి.

"ఉమని నేను పుంచుకుంటా" అంది. ఆవిడకళ్ళు కృతజ్ఞతలూ అభివందనాలు తెల్పింది."

"అంతకాలం నేనే, నా దగ్గరనే ఉంచుకుంటా" మీరు ఎంత భారి ఆశం చేశో అంతా ఉమకి నాచేతుల్తో ఇవ్వాలనుకుంటున్నా. ఆ ది ఆయన నేరా ఇవ్వగలమేమో!"

శశి మొఖం ఆలోచన, బాధల్తో పుష్టీకరించడంతో "మీరు ఇంకోవిధంగా అనుకోవక్కరలేదు. ఉమ కావలసినప్పుడల్లా మీ దగ్గరకు వస్తుంది. లేకపోతే మీరే వచ్చి..."

"నేనా!" ఆశ్చర్యంతో తెల్లబడింది. "మీ సహృదయత్వానికి..." చేతులెత్తి నమస్కరించింది.

చేతుల్లో పమ్మా - తాంబూలం పెడుతూనే "నేను ఈ జీవనంకారకు పుట్టేనేమో. ఇందులోనే అంతమవడంకూడా తప్పదు..." అంది శశి.

గేటు దాటేసరికి సుందరికి, ఎవరో ఆప్తుల్ని ఒదల్లేక సాగుతున్నట్లే తట్టింది.

ఇన్నాళ్ళు అన్ని భావాల్లోనూ, పరిస్థితులు మారుస్తుంటే ఝుంఝుంటనపడింది ఈనాడు హృదయం తేలిగ్గానే వున్నట్టు అనిపించింది సుందరికి.

ఎదురుగావచ్చిన ఉమ "పిన్నీ! నువ్వు లేకపోవడంతో ఇల్లంతా చిన్నబోయింది. మతే పోయింది నాకు..." కౌగలించుకుంది.

"ఉమా ఇంకెప్పుడూ నిన్ను విడిచి వళ్ళను" అంటూనే లోపలికి తీసుకెళ్ళింది.

"సుందరీ!" రాజా వచ్చేకాలానికి వచ్చి అన్నాడు. ఆయన కళ్ళల్లోకి చూస్తూనే నవ్వింది. "ఉమ నాదగ్గరే ఉంటుందండీ!" అంది.

నవ్వకు. అందులో ఆయన్ని అర్థం చేసుకున్నానేమో అనుకుంది. ముగ్ధుగా నడచేరు. అందులో నూత్నత్వం, శాంతి, ఉన్నది ఉన్నట్లే తట్టింది.

అమరత్వంలోనే కలలుకంది నవ్య జీవనాన్ని గూర్చి ఆలోచిస్తూ.

పాకిస్తాను ప్రధానమంత్రి లియాకతాలీఖానుగారు రాజఘాటునందు గాంధి సమాధిపై పూలదండ నుంచుట.



గౌ॥ కె. సంతానంగారు, రవాణాశాఖ ఉపమంత్రి ఢిల్లీలో రవాణా అధికారుల సభయందు పన్యసించుట. ప్రక్కన మంత్రి గోపాలస్వామి అయ్యంగారు కూర్చొనియున్నారు.

CALCHEMICO
TOILET
Specialities

మార్గోసబ్బు

నాణ్యత, ఆహ్లాదకరమైన పరిమళము గలిగిన అచ్చమైన వేపనూనె సబ్బు.

నీం టూత్ పేస్టు

వేపపుల్లలోని సారవంతమైన సుగుణములు కలిగిన – ఆదర్శప్రాయ దంతధావన ప్రక్రియ.

కాస్టరల్

విటమిన్ 'ఎ' కలిగి. శుద్ధిచేయబడిన ఆముదము – మధురమైన సుగంధ నగలది. ఒత్తడ లేనివర్ణము.

CALCUTTA CHEMICAL

DHOLE & CO'S
NEEM OINTMENT
FOR ITCHES & SORES
BARNAGORE • CALCUTTA